# నవ్వేపెదవులు ఏడ్చేకళ్లు

పండుటాకు సవ్వడి చేయకుండా రాలి క్రిందపడింది. చెట్టును ఓదార్చటాని కన్నట్లు చిటారు కొమ్మను చివురుటాకు ఉదయాతపంలో మిలమిల లాడింది మనిషిలాంటి రావిచెట్టు. ఒక్కొక్క ఆశ రాలిపోతూంటే, క్రొత్త ఆశకు మోసులు వెలార్చే చిన్న ఓదార్పుచాలు....మనిషి పెరిగి పోతూనే వుంటాడు. బ్రతుకు సాగుతూనే వుంటుంది. అలా పెరిగి పెరిగీ పెద్దదై, పచ్చని ఆకుల గుబురులతో నిండుగా నిలబడి వుంది రావిచెట్టు.

రావిచెట్టు కొమ్మలో కాకి గూడు కట్టుకొన్నది. అప్పుడే కళ్ళు తెరచిన కృష్ణ సుందరకాకబాలలు ఎర్రని నోళ్ళు తెరచి "కా! కా!" అంటూ గోల పెడుతున్నాయి. తల్లికోసం చేసే ఆక్రందనాలు అవి. పిల్లల దగ్గర కాకమ్మ లేదు. అది ఎక్కడుంటేనేమి? దాని చూపు పిల్లల కడుపుల మీదనే కదా?

రోడ్డు కవతల రావిచెట్లోని కాకిపిల్లలను చూస్తూ కొంతసేపు గడ లో నిలబడ్డాను. అమ్మకోసం అవి అలా కంఠశోషపడుతూ వుంటే ఎంతో ముచ్చటవేసింది. నల్లని కాకిపిల్లలు ఎంతో అందంగా కనిపించాయి. స్వభా వాలలో ఏది మేలిమిదో నాకు తెలియదు. ఒకటి మాత్రం నిజం. అనుకంప వుని హృదయనేత్రానికి సులోచనాల వంటిది. ఆ సులోచనాలలో ఆర్తులు, అనాథలు, బలహీనులు. బాధా సర్పదష్టులు. అందగాళ్ళుగా, పూజనీయులుగా నిపిస్తారు. పరమేశ్వరా! పుట్టిన ప్రాణికి బ్రతకడానికేమి యివ్వాలో నీకు లుసు! ఈ కళ్ళజోడుకంటే నిన్ను కోరదగింది యింకేదీ లేదు.

కాకిలాంటివాణ్ణి. కాళ్ళు ముడుచుకుని గూట్లో కూర్చుంటే కడుపు గోల పెడుతుంది. ఇల్లు విడిచి చరచరాసాగి, రెండో గంట మ్రోగుతుండగా బడి చేరుకున్నాను. హెడ్మాస్టరుగారి గదిలో గోడ గడియారంలో గంట ఎనిమిదైంది.

మాంస కృత్తులు మొదలైన ఏడురకాల పదార్థాలు సంపూర్ణంగా వున్న ఆహారమే తినాలంటుంది శాస్త్రం. ఏది దొరికితే అది తింటున్నాడు మనిషి; అదైనా తినకుంటే చస్తాడు గనక! బడికి తోట, ఆటమైదానము ముఖ్యం అన్నది ఒక నిబంధన. అవి లేకుంటే జరగదా అని సవాలు చేసే బడులు పేదవారి సంఖ్యలా అనల్పం! తోటలూవద్దు, మైదానాలూ వద్దు. ప్రొద్దున పిల్లలందరూ చేరి సామూహికంగా ప్రార్థన చేసుకోవడానికింత చోటు?! అచ్చులో క్రుక్కిన బంకమన్నులా ఊరి నడిబొడ్డున రెండంతస్తుల మేడ. అలలు విరుచుకు పడినట్లు మూడు వైపులా క్రిక్కిరిసిన యిళ్ళు. ముందరివైపున దుమ్ము నిండిన రోడ్డు. అప్పుడప్పుడూ రోడ్డులో నిలుచున్న కుర్రాళ్ళను కేకలేసి బడిలోకి తరుముతూ గస్తీ తిరిగే బస్సులు. ఈ పరిస్థితులలో ఎవరి తరగతిలో వారు ప్రార్థన చేసుకోవటం తప్ప గత్యంతరం లేదు. క్రిందకొన్ని, పై అంతస్తులో కొన్ని—మొత్తం పదిహేను రకాల ప్రార్థనలు ఒక్కసారిగా వ్యాపించాయి.

నాది—క్రింద రోడ్డును ఆనుకుని వున్న తరగతులలో ఒకటి. పిల్లలందరూ ముక్త కంఠంతో పాట అందుకున్నారు.

"....గోలకొండ నీ రత్నకోశమట!
కోహినూరు నీ జడలో పువ్వట!
తాజమహలు నీ దివ్య భవనమట!
ఆహాహా! నీ భాగ్యమే మాతా!
నమో హిందుమాతా! సుజాతా!
నమో జగన్మాతా!"

మనిషి మట్టిబొమ్మ! మృత్తికను బొమ్మగా మలిచేవాడు బ్రహ్మదేవు తే, ఆ బొమ్మకు కళ్లు అమర్చి, మనస్సునిచ్చే వాడు ఉపాధ్యాయుడు. విద్య త్రంగాను, దేశభక్తి మనస్సుగానూ కలవాడే నిజమైన మనిషి. పసిపిల్లలకు దువుతోబాటు దేశభక్తిని రంగరించి పోసే ఉపాధ్యాయుని జీవితమే ధన్యం! దేశమును ప్రేమించు మన్నా, మంచి యన్నది పెంచుమన్నా! దేశమంటే ట్టికాదోయ్! దేశమంటే మనుషులోయ్!' ఈ పసివాళ్ళయినా పెరిగి పెద్ద ళ్ళయ్యాక దేశాన్ని ప్రేమిస్తారేమోనని ఆశ!

నల్లబల్ల మీద తేదీ వ్రాసి, ప్యూను తెచ్చియిచ్చిన అటెండెన్సు రిజిస్ట లో హాజరు గుర్తించి. పాఠం చెప్పడానికి సిద్ధమౌతున్నాను. నేర్పడానికి ుందు "ఎందుకు నేర్పుతున్నాను?" అని ప్రశ్నించుకోమన్నారు ఓ ఇన్ స్పెక్టరుగారు. అయ్యా! బ్రతకటానికి నేర్పుతున్నాను. కాదంటే, బ్రతుకును ంగమంగా నడుపుకోవడమెట్లో నేర్పుతున్నాను. జీవులపాలిటి మహమ్మారి-ంతుకు. ఈ మహమ్మారికి, జీవునికి నడుమ ఆది, అంతములేక జరుగుతూన్న షణ సంఘర్షణకు వేదికే ఈ విశ్వం!

కుర్చీలో కూర్చుంటే—ఎట్ట ఎదుట రోడ్డులో తెరమీది బొమ్మల్లా న్ని దృశ్యాలు కనిపించి, మాయమై పోతుంటాయి. మిఠాయిలమ్మేవాడు, గోడీలమ్మేవాడు రోడ్డుకు అవతలివైపున నిలుచుని, పిల్లలకు ఎప్పుడు రామవేళ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. కుష్ఠురోగుల బృందం కటి చేతిడబ్బాల మీద దరువు వేసుకుంటూ, గొంతెత్తి పాడుకుంటూ సాగి యింది. క్రిక్కిరిసిన ప్రయాణీకులతో ఒక బస్సు బరువుగా కదిలిపోయింది. డ్డువార దొమ్మరివాళ్లు మకాము వేశారు. కుర్రవాడు ఢణఢణ మంటూ ప్పువాయిస్తున్నాడు. ఆ చప్పుడుకు అనుక్రమంగా—సాధనవల్లగానీ అల డని అదోరకమైన గొంతుకతో జనాన్ని ఆకర్షింప జూస్తున్నది ఓ ఆడ నిషి. మగవాడు మట్టిత్రవ్వి గడ పాతుతున్నాడు.

చెట్టున మాగినపండు. పండు ప్రక్కనే వాలుతుంది చిలుక. అంతటి ం మనిషి కెక్కడిది? వాడిబ్రతుకు దొమ్మరాట లాంటిది. పిల్లి మొగ్గలు

వేయాలి. త్రాటిమీద నడవాలి. గడవేసి ఆడాలి. గారడీలు చేయాలి. కూ
కోసం ఎన్నివిద్యలు నేర్వాలి!

బయట హెడ్మాస్టరుగారి గొంతు వినిపించింది. "అయ్యా! ఇది బ
మా పనులు జరగాలి! ఆ చివరి కెళ్ళండి!''

దొమ్మరివాళ్ళు వినయంగా మూటాముల్లె సర్దుకుని, బడి ముందరనుం
వెళ్ళిపోయారు.

తెరమీదికి మరో బొమ్మ వచ్చింది.

పనికిరాక దిబ్బలో పారవేసిన ఓటిదీపంలాంటి కుటుంబం. చేతుల
తోటకూర కాడల్లా వ్రేలాడిపోగా, తలను మగవాడి భుజం మీద ఆనించి
స్త్రీ. ఆమెను పొదివి పట్టుకుని మెల్లగా నడిపిస్తూ వున్న మగవాడు. వారివెం
చేయిచేయి కలిపి నడుస్తూన్న ఇద్దరు చిన్నపిల్లలు - ఈ దృశ్యం కనులబడి
వెంటనే ఒక ఊహా చిత్రం మనసులో మెదిలింది. కరవు పిశాచి కాలికి గ
కట్టి ఆడగా, బ్రతుకు మూడు పూవులు, ఆరు కాయలుగానే సస్యశ్యామ
సీమలకు ఊరు ఊరంతా వలసపోతున్నది. అందరితో కలిసి నడువలేక
ముందు కురికిన వారితో పరుగందుకోలేక, తోడులేక నీడలేక, వెనుదిరి
చూచే దిక్కులేక. అలసి సొలసి, నిరాశా శృంఖలాలు కాళ్ళను కదలనీయ
పోగా నడి ఎడారిలో నిలిచిపోయిన దైవోపహతులు!

చెట్టు మీదికి ప్రాకిన తీగె మొదలుతెగి కూలిపోయినట్లు - చూస్తు
వుండగానే ఆ స్త్రీ మగవాడి భుజం మీదినుంచి జారినేలమీదికి వాలిపోయింది
కుర్చీలోంచి లేచి గడప దగ్గరికి పరుగు తీశాను. అంతే శీఘ్రంగా వారిచుట్టు
పొగమబ్బుల్లా జనం మూగారు. హోరువానలా జనంలో కోలాహలం చెల
రేగింది. ఆ స్త్రీని రెండు చేతులతోనూ ఎత్తుకొన్న మగవాడు గుంపును చీల్చు
కుని బయటకు వచ్చాడు. బడిగోడ క్రింద నీడలో ఆమెను వెల్లకిలా పరుండ
బెట్టాడు. "ఆస్పత్రికి తీసుకెళ్ళవయ్యా!'' అన్నారెవరో—చుట్టూ మూగిన
గుంపులోనుండి.

పరదేశి పలుకలేదు. భుజానికి తగిలించుకున్న జోలెను క్రిందికి జార
ించాడు. అందులోనుంచి చిరుగుల పాత చీరనొకదాన్ని బయటకు లాగాడు.
ంమీద పడుకున్న స్త్రీ మీద గొంతువరకు చీర కప్పాడు. చీరలోనుంచి ఒక
న్నటి పేలికచింపి ఆమె కాలి బొటనవ్రేళ్లు రెంటినీ చేర్చికట్టాడు. ఆమె తల
పున చతికిలబడి "ఇంకే ఆస్పత్రి కెళ్ళమంటారు బాబూ!" అంటూ గొల్లు
న్నాడు. అతని ఏడుపు చూచి హడలిపోయిన పిల్లలిద్దరూ కెవ్వుమంటూ
కన్ని వాటేసుకున్నారు. అతని దుఃఖం యినుమడించింది. పిల్లల ఏడుపు
ంతకు రెట్టింపయింది.

"ఊరుకోండి నాయన్లూ! ఏడవకండమ్మా. ఏడవకండి!"

"నువ్వేడవ కయ్యా!"

"ఏడవను, ఏడవను!" అంటూ పరదేశి ఏడుస్తూ చెంపలు తుడుచు
న్నాడు. ఏడుపు మానాడు. పిల్లల్ని సముదాయించటానికి కొంతసేపు
ింది. వారి కన్నీళ్లు తుడిచి ప్రక్కన కూర్చోబెట్టుకున్నాడు అతను.

ఆమె కురులను సవరించి "మంగీ! నా మంగీ!" అంటూ ముఖం
ికీ వంగి ముద్దిడుకోబోయి, ఆగాడు. చుట్టూవున్న జనాన్ని చూచి, మాను
న్నాడు.

"ఆమె నీకేమౌతుంది?" అని అడిగారు గుంపులో ఒకరు.

"నా భార్య బాబూ!"

"ఏ మూమెకు?" అన్నారింకొకరు.

"జబ్బు జేసింది."

"మీదేవూరు?" అని ఒక ప్రశ్న.

"ఏం చేస్తుంటావు?" అని మరో ప్రశ్న.

పరదేశి జవాబివ్వలేదు. మోకాళ్ళ మీద తల వాల్చి కూర్చుని, ఆమె,
ఖం మీద ముసిరే ఈగలను తోలుతూ, ఆ ముఖంలోకి తదేకంగా చూస్తు
డు.

అతనిది దాదాపు ఏభై ఏండ్ల వయస్సు. గుబురుగా పెరిగిన తలవెం
పోయిన చెరువులో పాచిలా పిడుచగట్టుకుపోయింది. పంటితో చీకిపారవే
తాటిపండులాంటి గడ్డం. ఎండవానల తాకిడికి తల ఒగ్గి జడత్వమే తానై
చిన గండశిలలాంటి దృఢ వదనం. ఆ ముఖంలో—రాయలసీమ రా
బావుల్లా అశలడుగంటిన లోతైనకళ్లు మాసిపోయిన గోచికట్టుమీద ము
చొక్కా తొడుక్కున్నాడు. చీకు చింతల కొరడా దెబ్బలతో కృశించిపోయి
అతని శరీరంలో దారుఢ్యం యింకా నశించిపోలేదు.

ఇద్దరు పిల్లల్లో ఒకతె ఆడపిల్ల. వరొకడు మగపిల్లవాడు. ఆ అమ
యికి ఐదేళ్ళుంటాయి. దుమ్ము పేరుకుపోయి, రంగు మాసిపోయిన చి
పావడ మాత్రం కట్టుకొన్నది. చీకిపొదలా వున్న తల. కళ్ళల్లో—పా
లోపలి చీకటిలాంటి జంకు. ఆ అమ్మాయి చేతితో మట్టిని కెలికి బొమ్మరి
కట్టుకుంటోంది.

అబ్బాయి మూడేండ్లవాడు. దిసమొలతో వున్నాడు. పెద్ద పొట్ట
సన్నటి కాళ్లు చేతులతో బీషరు పుల్లలు గ్రుచ్చిన బుడ్డచంకాయలా వున్నా
జోలెలో వున్న కంచం లాక్కొని. అందులో మట్టి పోసుకుని "అయ
బువ్వ!" అంటున్నాడు.

జోలెలో ఏవో పాత పేలికలున్నాయి. రెండు మూడు గిన్నెలున్న
న్నాయి. నీళ్లు పట్టుకోడానికి పనికివచ్చే సత్తుడబ్బా బయటికి కనిపి
వుంది.

ఎండ చురుకెక్కుతూ వుంది. దుమ్మువిండిన రోడ్డు. రోడ్డు ప్రక్క
శవం. శవం దాపున కూర్చున్న దీనులు. చదువులన్నీ విని. ఒంట బట్టిం
కున్న పాఠశాల భవనం ఆ దీనులకింత నీడనిచ్చి 'చదువులసారం ఇదే'
చెప్పక చెబుతున్నది.

బయట పిలబడ్డ హెడ్మాస్టరుగారు పరదేశికి కర్తవ్యం బోధించా
"ఇదిగో అబ్బీ! క్రింద బట్టపరచు!

పరదేశి అర్థం కానట్లు చూశాడు.

"చెప్పినట్టు చెయ్యవయ్యా! నాలుగు పైసలైనా రాలుతాయి!"

గదిలోకి వచ్చి కూర్చున్నాను 'దయయే దైవము' అన్న సర్వమత సామరస్య సూత్రం గోడమీద స్పష్టంగా వ్రాయబడి వున్నది. దైవ మెక్కడున్నాడు? జీవుని హృదయంలో! దయలేని వాడు నాస్తికుడు!

పాఠం జరుగలేదు. కుర్రవాళ్ళను అదుపులో పెట్టడం కష్ట సాధ్యమై పోతున్నది. వీలు చిక్కినప్పుడల్లా ప్రతివాడూ బయటికి తొంగి చూడటానికి ప్రయత్నిస్తున్నాడు. విశ్రాంతి గంట కొట్టేవరకు ఓపిక పట్టమని, వ్రాతపనికి పురమాయించాను.

హెడ్మాస్టరుగారు గదిలోకి వచ్చారు. "చూడండీ! పిల్లల వద్ద పైస లుంటే, వాళ్ళిచ్చినంతా వసూలుచేసి ఆ శవానికి వేయించండి!" అన్నారు. తామే స్వయంగా అన్ని తరగల్లోకి వెళ్ళి, అందరికీ చెప్పి వచ్చారు.

"ఒరే పిల్లలూ! ఆవిడెవరో పాపం, మన బడి ముందరపడి చచ్చి పోయింది. ఆ శవాన్ని మనం బ్రతికించలేము - అలా అని వూరుకుంటామా? మన చేతనయింది మనం చేయాలి! ఒక్క పూట పిప్పరమెంట్లు కొనకుంటే మనం చచ్చిపోతామా! పిప్పరమెంట్లు కొనటం మాని ఆ రెండు పైసలూ వాళ్ళకిస్తే—ఆ పసిబిడ్డలు ఈ ఒక్కరోజైనా తిని బ్రతుకుతారు. బ్రతికున్న వాణ్ణి చావనివ్వకుండా ఆదుకుంటే, చచ్చిన వాణ్ణి బ్రతికించినంత పుణ్యం."

పిల్లల వద్ద వున్న పైసలన్నీ ఒక్కచోట చేరాయి. ఆ అర్ధరూపాయి డబ్బూతీసి ఓ కుర్రవాడి చేతికిచ్చి, బయట శవం ప్రక్కన పరచిన బట్టమీద వేసి రమ్మన్నాను. ఇలా అన్ని తరగతుల డబ్బూ కలిపితే ఆరేడు రూపాయలు కావచ్చు. హెడ్మాస్టరుగారికి ఈ సదాలోచన సమయం మించిపోక ముందే కలగడం మేలైంది. వీధిలో బారులుతీరి కూర్చున్న దుకాణదారులకు బడిపిల్లల జేబులపైనే కన్ను!

మళ్ళీ గడపలో వచ్చి నిలుచున్నాను. ఎక్కడికో వెళ్ళి వస్తూన్న స్కూలు ప్యూను కనిపించాడు. "ఎక్కడి కెళ్ళావు?" అనిఅడిగాను.

"మునసబుగారింటి కెళ్లొస్తున్నాను సార్!"

శవం దగ్గర అతను లేడు. పిల్లలు మాత్రమే కూర్చునివున్నారు. శవం చుట్టూ మూగిన గుంపు పలచబడింది. దారిని పోయేవారు అక్కడ క్షణకాలం ఆగి, ముందుకు సాగిపోతున్నారు. అప్పుడప్పుడూ ఒకటి రెండు పైసలు బట్ట మీద పడుతున్నాయి. గదిలోకి వచ్చి కూర్చున్నాను.

విరామ సమయానికి సూచనగా గంట మోగింది. పిల్లలందరూ బయటికి పరుగులు తీశారు. ప్యూను వచ్చి, "సార్! మిమ్మల్ని హెడ్మాస్టరుగారు రమ్మంటున్నారు!" అన్నాడు.

వీధిలోకి వచ్చాను. పరదేశి గుడ్ల నీరు కుక్కుకుంటూ తన భార్య శవాన్ని పూలసరాలతో అలంకరిస్తున్నాడు. దారిద్ర్యం ముదుసలిని పీడించినంతగా యువకుణ్ణి పీడించలేదు. మధు భాండాన్ని తలదన్నే మధురవాంఛలు తనకు బాసటగా వుండగా పడుచువాడు దారిద్ర్య బాధను సరకు చేయడు. ఆమె తన జీవితంలోకి అడుగిడిన వేళ ఈతడు ఈ పూలతోనే ఆమెకు స్వాగతమిచ్చి వుంటాడు. ఆమె కొప్పునిండుకు పూలుతురిమి, కొసరి కొసరి ఆమె వలపు తేనెను చవిచూచి వుంటాడు. ఇప్పుడీ పూలతోనే ఆమెకు వీడ్కోలిస్తున్నాడు. స్నేహాలు పూలసరాల్లా కలుసుకుంటాయి. స్మృతులు సువాసనల్లా మిగిలిపోతాయి.

హెడ్మాస్టరుగారి గదిలోకి వెళ్ళాను. మునసబుగారు వచ్చి కూర్చొని వున్నారు. "అతన్ని రమ్మన్నావా?" అన్నారు హెడ్మాస్టరుగారు, ప్యూనుతో.

"వస్తున్నాడు సార్!"

జోడించిన చేతులతో పరదేశి లోపలికి వచ్చాడు.

"నీ పేరేమి?" అన్నారు మునసబుగారు.

"వడ్డె గంగడు స్వామీ!"

"ఏ వూరు?"

"నాకు వూరేమి బాబూ!"

"మీ స్వగ్రామం. నువ్వు పుట్టిపెరిగిన వూరు."

"కదిరి."

"అనంతపురం జిల్లా కదూ?"

"ఔనయ్యా!"

"చనిపోయింది-నీ భార్యేనా?"

"ఔను."

"ఆమె పేరు?"

"మంగమ్మ."

"ఎలా చనిపోయింది?"

"మూడు రోజులుగా దానికి జబ్బు బాబూ! తెల్లారే ఈ వూళ్లో రైలు ఎగాము. ఆస్పత్రికి నడిపించుకు పోతూంటే ఇక్కడే పోయింది."

"ఎలా జీవనం చేసుకునేవాళ్ళు మీరు?"

"కూలీ నాలీ చేసుకునే వాళ్ళం బాబూ! అదీ దొరక్కపోతే బిచ్చమెత్తుకునే వాళ్ళం!"

"నీకు కావలసిన వాళ్ళెవరయినా వున్నారా?"

"ఎవరున్నారు? ఇంక నా బిడ్డలున్నారు."

మునసబుగారు పుల్ల విరిచినట్లు గబగబా ఈ ప్రశ్నలడిగారు. "సరేనండీ! నేను చెబుతాను. అలా అర్జీ వ్రాయండి!" అన్నారు.

హెడ్మాస్టరుగారు నా చేతికి కాగితం అందించారు. నా దస్తూరీ బాగుంటుందని కొన్ని సమయాల్లో ఆయన నన్ను యిలా పిలిపించడం కద్దు. మునసబుగారు చెబుతుండగా—తన భార్య శవానికి సంస్కారం జరిపించ వలసిందిగా గంగయ్య మునసబుగారిని కోరుతున్నట్లు అర్జీ వ్రాశాను. అందులో గంగయ్య ఎడమచేతి బొటనవ్రేలి గుర్తు వేయించుకొని మునసబుగారు వెళ్ళిపోయారు.

నేను నా గదికి వెళ్ళాను. పిల్లల్ని ప్రశ్నలు, జవాబులు వ్రాయమన్నాను.

ప్రశ్నకు సమాధానం వెతుక్కోవడం జిజ్ఞాసువు లక్షణం. మానవ సంపర్కంలేని జీవజాతులలోని సమతాలక్షణం మానవ సమాజంలో ప్రాథమికంగానైనా కానరాక పోవడానికి హేతువేమి? ఇన్ని ఇళ్లున్నాయి. గంగయ్య

ఎందుకు రోడ్డులో నిలబడ్డాడు? ఇందరు పిల్లలు బట్టలు కట్టుకుని బడి వచ్చారు. గంగయ్య కూతురెందుకు చిరిగి, వాడిన అరిటాకులాంటి ము బట్ట కట్టుకొన్నది? ఊరి చుట్టూ పంట పొలాలున్నాయి. ఊరినిండా దుకా లున్నాయి. గంగయ్య కొడుకెందుకు కంచంలో మట్టిపోసుకుని "అయ్యా బువ్వ!" అంటున్నాడు? దైవపూజకు గొంపోబడే పువ్వుల్లా కొందరు లాం నాలతో వెళ్ళిపోతుంటే—మంగమ్మ ఎందుకు రాలిన ఎండుటాకులా అనాథ కొట్టుకుపోయింది? కారణమేమి? ఈ తప్పు ఎవరిది? గంగయ్యదే అనుక దామా? అతనేం చేశాడు? పెళ్ళి చేసుకున్నాడు. పిల్లల్ని కనుక్కున్నాడ వారిని పోషించడానికి రెక్కలు ముక్కలు చేసుకున్నాడు. కూలీనాలీ దొరక వేళల్లో బిచ్చమెత్తుకున్నాడు. దేవుడు బ్రతకడానికిచ్చిన శరీరంతో మని పోగల ఋజుమార్గం అంతకంటే యింకే మున్నది?

తప్పో. ఒప్పో—జవాబు 'విధి' అనుకుంటాను.

చల్లారిన పొయ్యిలోని బూడిద గాలికి రేగినట్లు ఆకాశంలో మబ్బు క్రమ్ముకుంటున్నాయి. ఎండను ఒడిబట్టుకొంటున్నాయి. మళ్ళీ అంతలో మబ్బు విడిచిన ఎండ సూదులవానలా నేలమీద కురుస్తున్నది.

గంట పదకొండైంది. గంట మ్రోగింది. పిల్లలందరూ యిళ్ళకు ద తీశారు. రోడ్డులోకి వచ్చాను. గంగయ్య పైసలన్నీ ప్రోగుజేసి బొడ్డ ముడేసుకుంటున్నాడు. కుర్రవాడు "అయ్యా బువ్వ" అంటున్నాడు. శ మీదికి ఎండ ప్రాకింది. పాకీవాళ్ళ లాగుడుబండి శవం ప్రక్కన ని వున్నది. బండిదగ్గర యిద్దరు పాకీ వాళ్ళున్నారు.

అన్నలారా! ఇందరు భాగ్యవంతున్నారు. ఒక అనాథ శవా సంస్కారం జరిపే పుణ్యం మీకే దక్కింది. మీరు పుణ్యధనులు!

ఇల్లు చేరుకున్నాను. ఆలస్యంగా భోజనం చేశాను. ఇంటి ముం పైపున గదిలో కిటికీ ప్రక్కన వాలుకుర్చీలోకి చేరగిలబడ్డాను. కాకిపిల్ల అరపులు వినబడ్డాయి! కిటికీలోంచి రావి చెట్లోకి చూపు సారించాను. క గూడు కనిపిస్తున్నది. తల్లి తన పిల్లలకు ఆహారం కుడుపుతున్నది.

బడిముందర కనిపించిన దృశ్యం యింకా కళ్ళకు కట్టినట్లే వుంది. ఈ పాటికి అంతా అయిపోయి వుంటుంది. గంగయ్యే తన పిల్లలకు తల్లీ, తండ్రీ తానుగా మిగిలిపోయి వుంటాడు.

ఎంతసేపు గడిచిందో తెలియదు. బడికి వేళ కావడంతో పైకిలేచాను. కిటికీలోనుండి రావిచెట్టుక్రింద గంగయ్య, అతని పిల్లలు కనిపించారు. మండుతున్న పొయ్యిమీది నుంచి గంగయ్య గిన్నె క్రిందికి దించాడు. పొయ్యి ఆర్పాడు, డబ్బాతీసుకుని వీధివార కొళాయి దగ్గరకు వెళ్లి నీళ్ళు పట్టుకుంటున్నాడు. కుర్రవాడు రాగాలు తీస్తూ ఏడుస్తున్నాడు. బడిలో పాడే ప్రార్థనాగీతం జ్ఞప్తికి వచ్చింది.

"ఆహాహా! నీ భాగ్యమె మాతా!"

ముఖం కడుక్కుని, చొక్కా తొడుగుకొని వీధిలోకి వచ్చాను. గంగయ్య చెట్టు నీడన పిల్లలను కూర్చోబెట్టుకుని, కంచంలో అన్నం కలిపి వారికి తినిపిస్తున్నాడు. పిల్లవాడు అన్నం తినక "అమ్మ! అమ్మ!" అంటూ మారాం చేస్తున్నాడు.

"అమ్మ వొస్తుందిగా! బువ్వ తినయ్యా!" అంటున్నాడు గంగయ్య.

"అమ్మ తినిపించాలి!"

పెద్దపిల్ల వాడి భుజం మీద చేయివేసింది. "నేను అమ్మనంట! నువ్వు బువ్వతిను!" అంటూ కంచంలోంచి అన్నంచేతికి తీసుకొన్నది. వాడు ఏడుపు మాని నోరు తెరిచాడు.

గంగయ్య వాళ్ళను చూస్తూ కూర్చున్నాడు. అతని ముఖం తృప్తితో నిండింది. పెదవుల మీదికి నీరెండలాంటి చిరునవ్వు ప్రాకింది. కళ్ళల్లోనుండి జలజలమంటూ అశ్రువృష్టి కురిసింది.

కరిగిపోయిన ఆశల్లాంటి కన్నీళ్లు. బిడ్డలమీద నిలుపుకొన్న ఆశలాంటి చిరునవ్వు. వేలాది రోజుల తోడును పోగొట్టుకున్న అనల్ప దుఃఖం. ఒక్క రోజు కడుపునిండిన అల్పసంతోషం.

చిటారుకొమ్మల్లో చివురుటాకులు తళతళ లాడుతున్నాయి. నేలరాలిన పండుటాకులు ఎండి, గాలికెగిరిపోతున్నాయి.

చురచురలాడే ఎండలో టపటపమని వానచినుకులు పడుతున్నాయి.

హే కరుణానిధీ! ఈ నవ్వే పెదవులను. ఏడ్చేకళ్ళను చూచి వెన్నలా కరిగే సుతిమెత్తని గుండెలకు పరిపూర్ణారోగ్యాన్ని ప్రసాదించు స్వామీ! ★